

2 లో..

# నర్రా జీవితం నేటి తరానికి ఆదర్శం

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 10 ఏప్రిల్ 2026 పేజీలు : 14




# చదును పేరుతో సారవంతమైన మట్టి దోపిడీ!

అమాయక రైతులకు కాసుల ఆశ..

భూతల్లికి తీరని మోసం

గుట్టు చప్పుడుగా మట్టి అక్రమ రవాణా

పట్టించుకోని అధికార యంత్రాంగం..

వెంచర్లకు తరలుతున్న మట్టి





2 లో..

**చౌటుప్పల్, ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి ):**

చౌటుప్పల్ మండలంలో మట్టి అక్రమార్కులు బరితెగిస్తున్నారు. ‘చదును’ ముసుగులో సారవంతమైన మట్టిని దోచుకుంటూ లక్షలు గడిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపాన్ని ఆసరాగా చేసుకుని, నిబంధనలను తుంగలో తొక్కి యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతున్నారు. ముఖ్యంగా ఎనగంటి తండా, అల్లాపురం, పీపల్ పహాడ్ రెవెన్యూ పరిధిలో ఈ దందా పతాక స్థాయికి చేరి ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతోంది.

## షారాజిపేటలో బడిబాట

**ఆలేరు ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజిపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాల లో బడిబాట కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు జ్యోతిరాజు లక్ష్మి కుమారి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపాలన్నారు. ప్రైవేటు




పాఠశాలలకు పంపించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరాచారి ,నరేష్, శ్రీనివాస్ ,కాంతారావు, మధు, దయాకర్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ను ప్రారంభించిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 09,( ప్రజాజ్యోతి ):**

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ( ట్రెసా )ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుతున్న వేసవిలో వివిధ పనుల నిమిత్తం కార్యాల యాలకు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షురాలు, తహసిల్దార్ బి. హేమలత, కార్యవర్గ సభ్యుడు నాయబ్ తహసీల్దార్ చాంద్ పాషా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి. సర్పంచ్

**నాగారం ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి.**

రైతుల వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అని నాగారం బంగ్లా సర్పంచ్ బయ్యం సుజాత వెంకన్న అన్నారు. గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంబించి ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలి అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఏ ఓ కృష్ణ కాంత్ ఏపీఎం వెంకన్న రేణుక వీరయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నర్రా జీవితం నేటి తరానికి ఆదర్శం

నాంపల్లి, ఏప్రిల్ ,09(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలో కామ్రేడ్ నర్రా రాఘవ రెడ్డి 11వ వర్ధంతి సిపిఐ(ఎం) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ నర్రా రాఘవ రెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శం, త్యాగంతో జీవిత నీరాడంబరానికి నిజాయితీకి విలువల రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనమని ఆయన అన్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యే బాట నడిచిన మహోన్నత సిపిఐఎం నాయకుడిగా ఎదిగి వారసత్వాన్ని నేర్పిన గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు కొమ్ము లక్ష్మయ్య, మాణిక్య రెడ్డి లక్ష్మయ్య, వెంకటయ్య, సైదులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి):విద్యార్థులు తాము అనుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించే వరకు విశ్రమించవద్దని జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ అన్నారు.బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల జయ పాఠశాలలో టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ కు వీడ్కోలు పలుకుతూ ఫేర్ వెల్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుతూ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించేలా ప్రణాళికలను



రూపొందించుకొని ముందుకు సాగాలన్నారు.పరీక్షలు అంటే భయాన్ని వీడనాడాలని పేర్కొన్నారు.తమ పాఠశాల, జూనియర్ కళాశాలల విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు తెలిపారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

చివ్వెంల ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని పాచ్యనాయక్ తండాలో శ్రీశ్రీశ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానము విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్యఅతిథి గా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి షఫీ ఉల్లా,రవి నాయక్,జ్యోతి కరుణాకర్,పిల్లల రమేష్ నాయుడు,లక్ష్మయ్య, ఎండి మునీర్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.



# చదును పేరుతో సారవంతమైన మట్టి దోపిడీ!

### అమాయక రైతులకు కాసుల ఆశ.. భూతల్లికి తీరని మోసం

### గుట్టుచప్పుడుగా మట్టి అక్రమ రవాణా

### పట్టించుకోని అధికార యంత్రాంగం.. వెంచర్లకు తరలుతున్న మట్టి





**చౌటుప్పల్, ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి ):**

చౌటుప్పల్ మండలంలో మట్టి అక్రమార్కులు బరితెగిస్తున్నారు. ‘చదును’ ముసుగులో సారవంతమైన మట్టిని దోచుకుంటూ లక్షలు గడిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపాన్ని ఆసరాగా చేసుకుని, నిబంధనలను తుంగలో తొక్కి యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతున్నారు. ముఖ్యంగా ఎనగంటి తండా, అల్లాపురం, పీపల్ పహాడ్ రెవెన్యూ పరిధిలో ఈ దందా పతాక స్థాయికి చేరి ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతోంది.

### రైతుకు ఎర.. అక్రమార్కులకు సిరి!

రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ వెంచర్లను నింపుకోవడానికి తక్కువ ధరకు దొరికే మట్టి కోసం రైతులను టార్గెట్ చేస్తున్నారు.



ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతులకు కొద్దిపాటి నగదు ఆశ చూపి, “మీ పొలాన్ని ఉచితంగా చదును చేసి ఇస్తాం” అంటూ నమ్మిస్తున్నారు. తాత్కాలిక లాభం కోసం రైతులు తల ఊపడమే ఆలస్యం.. జేసీబీలతో రంగంలోకి దిగుతున్న మాఫియా, అడుగుల లోతుకు భూమిని తవ్వేస్తోంది. ఫలితంగా పంటలు పండాల్సిన సారవంతమైన పొలాలు కాస్తా.. అగాధాలుగా మారిపోతున్నాయి.

### హోరెత్తుతున్న జేసీబీలు.. గర్జిస్తున్న టిప్పర్లు

ఎనగంటి తండా, పీపల్ పహాడ్, అల్లాపురం గ్రామాల్లో రాత్రింబవళ్లు తేడా లేకుండా తవ్వకాలు సాగుతున్నాయి. వందలాది టిప్పర్లు, ట్రాక్టర్లు నిరంతరాయంగా మట్టిని తరలిస్తుండటంతో స్థానిక గ్రామీణ రహదారులు ధ్వంసమవుతున్నాయి. ఈ అడ్డగోలు తవ్వకాల వల్ల భూగర్భ జల మట్టం పడిపోవడమే కాకుండా, భవిష్యత్తులో సాగు భూమి కనుమరుగయ్యే ప్రమాదం ఉందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు.

### అధికారుల మౌనం.. మామూళ్ల మత్తులోనా?

కళ్ల ముందే ఇంత పెద్ద ఎత్తున మట్టి దోపిడీ జరుగుతున్నా సంబంధిత రెవెన్యూ, మైనింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అధికారుల మౌనం వెనుక ‘భారీ నజరానాలు’ ఉన్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ దోపిడీని అరికట్టకపోతే పరిస్థితి మరింత దిగజారే అవకాశముందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### నిబంధనలు అతిక్రమిస్తే ఊరుకోం: బాణాల రామిరెడ్డి (ఆర్ఐ)

“వ్యవసాయ భూముల్లో అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే సహించేది లేదు. రియల్ వెంచర్ల కోసం ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తప్పవు. మట్టి రవాణాకు ముందుగా మైనింగ్, రెవెన్యూ శాఖల అనుమతులు తప్పనిసరి. నిబంధనలు అతిక్రమించిన వాహనాలను సీజ్ చేస్తామన్నారు.



# బిర్లా ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేసిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలలో అభివృద్ధి సాధ్యం

## మండల సేవాదళ్ అధ్యక్షులు జల్తార్ రాజు యాదవ్

**ఆలేరు ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని పెద్దబావి (చాకంపల్లి) గ్రామానికి నూతనంగా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల సేవాదళ్ అధ్యక్షులు, ఆలేరు యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ వార్డు సభ్యులు జల్తార్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ... ఆలేరు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పెద్దబావి (చాకంపల్లి) రైతుల కష్టాలను గుర్తించి వెంటనే స్పందించి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా రైతుల ఇబ్బందులను తొలగించినందుకు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి, ఉచిత కరెంట్, కొత్త రేషన్ కార్డులు, కొనుగోలు కేంద్రాలు ఇలా అనేక సంక్షేమ పథకాలతోనే గ్రామాలలో అభివృద్ధి సాధ్యం



అవుతుందని అన్నారు. మా గ్రామంలో ఐకేపీ కేంద్రం లేక రైతులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవతో కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయించారని అన్నారు. ఈ విషయంలో కనీస సంబంధం లేని సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు తామే కొనుగోలు కేంద్రం సాధించామంటూ క్రెడిట్ కోసం పాకులాడటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని, స్థానికంగా ఉన్న గ్రామస్తులకు కూడా తెలుసు అని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయని, రైతుల సంక్షేమం కోసం పని చేయడం ఎంతో గొప్ప అన్నారు.

# రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దు చేయాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేత



**కోదాడ టౌన్, ఏప్రిల్ 09 ( ప్రజా జ్యోతి):**

రవాణా రంగంపై మోయలేని భారంగా మారినా రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దుచేసి తమను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని కోరారు. గురువారం కోదాడ పట్టణంలో లారీ అసోసియేషన్ నాయకులతో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెయ్యి రూపాయలు విలువ చేసే రేడియం స్టిక్కర్లను ప్రభుత్వం క్యూఆర్ కోడ్ ల పేరిట ఐదు నుంచి ఆరు వేల రూపాయలు వసూలు చేయడంతో అన్ని వాహనాల యజమానులతో పాటు ముఖ్యంగా లారీ యజమానులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. గత ఎన్నికల్లో తాము కాంగ్రెస్ పార్టీకి అన్ని విధాలుగా అండగా నిలిచామని గుర్తు చేశారు. వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ నాయకులు పైడిమర్రి వెంకటనారాయణ, యలమందల నరసయ్య, పెద్ది అంజయ్య, దొంగరి శ్రీను, గౌస్, చంద్రమౌళి, బాబా తదితరులు లారీ యజమానులు పాల్గొన్నారు.

# ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి చంద్రమౌళి ఎన్నిక

**నాంపల్లి, ఏప్రిల్,09(ప్రజా జ్యోతి)**

:ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా నాంపల్లికి చెందిన చంద్రమౌళి తిరిగి రెండోసారి ఎన్నికైనారు. సందర్భంగా సిఐటియు నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువతో సత్కరించడం జరిగింది. సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత మాట్లాడుతూ ప్రజానాట్యమండలి నల్లగొండ ఉద్యమంలో ఎంతో మంది కళాకారులను తయారు చేస్తూ కార్మికుల కోసం కష్టజీవుల కోసం పాటలతో చైతన్యవంతం చేస్తున్న ఉద్యమకారుడు అన్నారు.కులాలకు మతాలకు అతీతంగా యువతి యువకుల్ని మార్చడానికి మరింత ప్రజా ఉద్యమ కళాకారులను తయారు చేయాలని ప్రగతి బాట నడిపించే వైపు ఉండాలని సందర్భంగా ఆమె అన్నారు .ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు) మండల అధ్యక్షుడు రేవళి యాదయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు కోరే లలిత, వార్డ్ మెంబర్ కామిశెట్టి నాగరాజు, నున్నగోపుల మల్లేష్ , ఏనుగుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.




# కొల్లూరులో ఉచిత వైద్య శిబిరం

## శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ సుధా శ్రీపాల్ రెడ్డి

**ఆలేరు ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల లోని కొల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ప్రజా పాలన ప్రగతి, ప్రణాళిక లో, భాగంగా ఉచిత వైద్య శిబిరం గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి గురువారం ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య ,సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ శిబిరాల ద్వారా సాధారణ పరీక్షలతో పాటు అవసరమైన మందులు ఉచితంగా అందిస్తారని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ, వహిస్తూ ఇలాంటి వైద్య శిబిరాలకు పెద్ద సంఖ్యలో హాజరై సేవలు పొందాలని సూచించారు. వైద్య శిబిరం,అనంతరం, డాక్టర్, హైమావతిని సర్పంచ్ వార్డు సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం,లో వైద్యాధికారి, డాక్టర్ హైమావతి, గ్రామీణ ఏఎన్ఎంలు నల్ల జయమ్మ, సుంచు మమత, గ్రామపంచాయతీ కార్యదర్శి ఘనగాని శశికాంత్ గౌడ్,ఉప సర్పంచ్ గాజుల దశరథ వార్డు సభ్యులు దార సురేష్ , మమత, ఆశ వర్కర్లు గ్యాదపాక కమలమ్మ, సుజాత ,లక్ష్మి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విలువల రాజకీయాలకు, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం నర్రా

**మిర్యాలగూడ, ఏప్రిల్ 09,( ప్రజాజ్యోతి ):**

నిరాడంబరానికి, నిజాయితీకి,విలువల రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం నర్రా రాఘవరెడ్డి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బీకార్ మల్లేష్ అన్నారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నర్రా రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ లాల్ బావుట సిద్ధాంతాన్ని పునికిపుచ్చుకొని తాను పనిచేసిన ముంబైలో కార్మిక ఉద్యోగాల్లో ఆయన చురుగ్గా పాల్గొనే వారిని తెలిపారు. 1967లో నకిరేకల్ నియోజకవర్గం నుండి తొలిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేశారన్నారు. 1978, 1983,1985, 1989,1994 లో జరిగిన ఎన్నికల్లో ఆయన ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజల మెప్పును పొందాడని ఆయన అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ లిఫ్టుల సాధనకు, తాగునీటికి, ఎడమ కాలువ సాధనకు, విద్యుద్దీకరణలకు ఆయన విశేష కృషి చేశారన్నారు. ప్రజల విశ్వాసమే రాజకీయ మూలధనమని ఆయన నిరూపించాడన్నారు. పదవులు శాశ్వతం కాదని విలువలు ప్రధానమని ఆయన నిరూపించారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఎం కార్యదర్శులు మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు,నాయకులు రవి నాయక్,మంగారెడ్డి, లక్ష్మీనారాయణ, రామ్మూర్తి,పరశురాములు, కరీం,రామారావు,ఐద్వా నాయకురాలు అరుణ పాల్గొన్నారు.



# పూలే--అంబేద్కర్ జన జాతర కరపత్రం ఆవిష్కరణ



మిర్యాలగూడ, ఏప్రిల్ 09,( ప్రజాజ్యోతి ): ఈనెల 19న నల్లగొండలో జరగనున్న పూలే--అంబేద్కర్ జన జాతర కార్యక్రమానికి సంబంధించి కరపత్రాన్ని మిర్యాలగూడలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రేముడాలపరశురాములు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు, భారత రాజ్యాంగానికి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ సమాజంలో కుల వివక్ష, అంటరానితనం పూర్తిగా తగ్గలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సాంకేతికరంగంలో దేశం ముందంజలో ఉన్నప్పటికీ, మనిషిని మనిషిగా గౌరవించే విలువలుతగ్గుతున్నాయన్నారు. ప్రతి మనిషి సమానమే అనే భావనతో సమాజాన్నినిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. కేవీపీఎస్ గత 27 సంవత్సరాలుగా అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తోందని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు సహా అనేక హక్కులను సాధించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు.

రాష్ట్రంలో ఎక్కడైనా అణగారిన వర్గాలపై అన్యాయంజరిగినప్పుడు కేవీపీఎస్ ముందుండి పోరాడుతుందని, రాజీ లేని పోరాటాల ద్వారా సామాజిక న్యాయం సాధించడమే లక్ష్యమని అన్నారు.నల్లగొండలో ఈనెల 19న జరగనున్న జన జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు డబ్బింగ్‌కార్ మల్లేశం, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కోడిరెక్క మల్లయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్, సిఐటియు నాయకులు మల్లు గౌతంరెడ్డి, తిరుపతి రామ్మూర్తి, ప్రజానాట్య మండలి డివిజన్ అధ్యక్షుడు పోలే నాగేష్, జిల్లా నాయకులు పుట్టల సైదులు, నాగిరెడ్డి, కేవీపీఎస్ జిల్లా నాయకులు వెంకటయ్య, పాష తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గుర్తు తెలియని వ్యక్తులు రిజర్వాయర్ నుండి నీటిని బయటకు వదులుతున్న పట్టించుకోని ఎన్ ఎస్ పి అధికారులు





**అనంతగిరి ప్రతినిధి ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి):**

అనంతగిరి మండలం వాయిల సింగవరం గ్రామ రిజర్వాయర్ నుండి కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు చెరువు కట్ట మరియు అలుగు వద్ద నిర్మించినటువంటి షట్టర్లు సుమారు 5 అడుగుల మేర పైకి లేపి రిజర్వాయర్ నుండి అక్రమంగా నీరు బయటికి వదులుచున్నారు ఈ చెరువు సామర్థ్యం సుమారు 14 అడుగులు గాను ఇప్పటివరకు 4 అడుగుల నీరు క్రిందకు వదిలినారు ఈ చెరువులో నీరు ఉండటం వలన సుమారు ఒక 15 20 గ్రామాల వారికి ఎండాకాలం భూగర్భ జలాలు నీటి కొరత లేకుండా ఉంటుంది కానీ కొంతమంది నీరుని అక్రమంగా క్రిందకు వదలడం వలన చెరువు మొత్తం కూడా ఖాళీ అయ్యే పరిస్థితి వచ్చింది ఇలా జరిగితే ఎండాకాలంలో పశువులకు మరియు గ్రామాల వారికి బావులలో నీళ్లు లేక నీటి సమస్య ఎదుర్కోవాల్సి వస్తుంది ఇప్పటికైనా సంబంధిత ఎన్ఎస్పి అధికారులు వెంటనే మేల్కొని వాయిల సింగవరం ఊర చెరువు పై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అక్రమంగా నీళ్లు తొలగిస్తున్న వారిపై చట్ట పరమైనచర్యలు తీసుకోవాలని వచ్చే మండు వేసవిలో నీటి కొరత లేకుండా చూడాలని చెరువులో నీటిని తొలగించడం వలన 20 గ్రామాల వారికి వారి వారి గ్రామాలలో బావులకు నీరు అందక మంచినీటి సమస్య ఉత్పన్నం అవుతుందని ప్రజల ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

# ఘనంగా ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**భువనగిరి,ఏప్రిల్ 9**

(ప్రజాజ్యోతి)56,వ ఎన్ ఎస్ యు ఐ,ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎ,న్,ఎస్,యు,ఐ యాదాద్రి,జిల్లా,ఉపాధ్యక్షులు నోముల తరుణ్ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ,హాస్పిటల్ లో పండ్లు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపెల్లి శ్రీవాణి రవికుమార్ హాజరై మాట్లా డుతు,విద్యా రంగంలో పారద ర్శకత,సమాన అవకాశాలు, నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేలా చేయడం ఎన్ఎస్యూఐ ప్రధాన లక్ష్యంగా కొనసాగు తుందని అన్నారు.అదే విధంగా విద్యార్థుల ఫీజు సమస్యలు,స్కాలర్షిప్‌లు ఉద్యోగ అవకాశాలు వంటి అంశాలపై ఉద్యమాలు చేపడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని,అన్నారు.ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ యు ఐ నాయకులు నోముల కమల్ జానకి రామ్ రాకేష్ ఆకాష్ రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు





# ఎఫ్ సి ఐ హమాలీ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**మిర్యాలగూడ, ఏప్రిల్ 09,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ ఎఫ్ సి ఐ హమాలీ వర్కర్స్ యూనియన్ నాన్ డీపిఎస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఐఎన్ టి యూసి జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య తెలిపారు. గురువారం స్థానిక ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో జరిగిన నూతన కమిటీ ఎన్నికల్లో పాల్గొని మాట్లాడారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టియూసి కృషి చేస్తుందన్నారు.హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటం చేసి సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులకు అండగా ఐఎన్టియూసి ఉండి పోరాడుతుందన్నారు. అనంతరం మిర్యాలగూడ కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు.అధ్యక్షుడు గా జి.విజయ్, ఉపాధ్యక్షుడి గా డి. రాందాస్,ప్రధాన కార్యదర్శిగా ఎం.పాండు, కోశాధికారిగాఎం.బాలోజీ, కార్యదర్శిగా సైదులు, సహాయ కార్యదర్శిగా రమేష్, ప్రచార కార్యదర్శిగా నాగు లను ఎన్నుకోగా గౌరవ సలహాదారుడిగా అంబటి సోమయ్య, ముఖ్య సలహాదా రుగా సజ్జల రవీందర్ రెడ్డి, సలహాదారుగా పరికే వెంకటేశ్వర్లు,సునీత భీమ్లా నాయక్ లు వ్యవహరించనున్నట్లు తెలిపారు .

# బాల్య వివాహాల వలన అనారోగ్య సమస్యలు

నాంపల్లి, ఏప్రిల్,09(ప్రజా జ్యోతి):బాల్య వివాహాల వలన బాలికల ఆరోగ్యం, విద్య మరియు వ్యక్తిగత వికాసాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయని నరసింహులగూడెం సర్పంచ్ బీసు అరుణ శ్రీశైలం, అంగన్వాడి సూపర్వైజర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నరసింహుల గూడెంలోని అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహాల ప్రభావం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహంతో చిన్న వయసులో గర్భం దాల్చడం వలన మాతా- శిశు మరణాలు, రక్తహీనత, గృహహింస, నిరక్షరాస్యత, చైతన్యం లేకపోవడం, హింస, వేధింపులు, మానసిక ఆందోళనకు మరియు పేదరికానికి దారితీస్తాయన్నారు. బాలికలకు ఎలాంటి సమస్యలు ఎదురైన 1098 హెల్ప్ లైన్ కాల్ చేయాలని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణలో గ్రామ శాఖ కమిటీల పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్ స్వరాజ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మద్దతు ధర చెల్లించని రైస్ మిల్లు పై చర్య తీసుకోవాలంటూ.. సబ్ కలెక్టర్ ఫిర్యాదు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 09,( ప్రజాజ్యోతి ):**

రైతులకు మద్దతు ధర చెల్లించని రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలం టూ శెట్టిపాలెం గ్రామ రైతులు, బీజేపీ నాయకులు గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ కి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి వేములపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పెదమాం భరత్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 2389 కంటే కొన్ని రైస్ మిల్లు 200 నుంచి 300 కు తక్కువ ధర కు వడ్లు కొనుగోలు చేస్తూ రైతుల కు తీవ్ర అన్యాయం చేస్తున్నార న్నారు. రకరకాల వడ్ల పేరు చెప్పి రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని, వాతావరణ మార్పులకు భయపడి రైతులు మద్దతు ధర కంటే తక్కువ ధరకు వడ్లుఅమ్ముకుంటున్నారని,దీనివల్ల ప్రతి రైతుకు ఒక ట్రాక్టర్ పై పదివేల నుండి 15 వేల వరకు నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్దతు ధర కంటే తక్కువ ధరకు దిగుమతి చేసిన రైస్ మిల్లులకు సంబంధించిన పత్రాలను సబ్ కలెక్టర్ కి అందజేశా మన్నారు.పిర్యాదు పై సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తప్పక రైతులకు న్యాయం చేస్తానన్నారు అని తెలిపారు .ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా నాయకులు జవ్వాజి



సత్యనారాయణ, ధూపాటి మట్టయ్య, బుల్లెద్దు లవయ్య, పగిడిపల్లి సోమయ్య, గ్రామ రైతులు కోల చంద్రయ్య, నక్క శీను, బంటు వెంకటేష్, పండుగ లింగయ్య, నిమ్మల జాన్ రెడ్డి, ఈదుల శ్రీకాంత్, దుండిగాల నాగేందర్, నవీన్, నరేష్, ప్రభాకర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవ పోస్టర్ పరిష్కరణ



**భువనగిరి,ఏప్రిల్ 9**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణంలోని స్థానిక ప్రిన్స్,చౌరస్తా వద్ద,మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహనీ యుల జయంతి ఉత్సవ పోస్టర్,ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ,పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో జరిగే మహనీ యుల,జయంతి ఉత్స వాలను జయప్రదం చేయడానికి,పోస్టర్ ఆవిష్క రణ చేయడం జరిగిందని ఈ యొక్క మహనీయుల జయంతి ఉత్సవాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొని మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో ఎంజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సుజావొద్దీన్ గౌరవ అధ్యక్షులు హమీద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**కొండమల్లేపల్లి,ఏప్రిల్ 9, (ప్రజా జ్యోతి):**

కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకల పరిధిలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన వడ్లకు సరైన ధర లభించేందుకు ప్రభుత్వం మరియు సంబంధిత సంస్థలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. మధ్యవర్తుల ద్వారా రైతులు నష్టపోకుండా, నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను విక్రయించడం వల్ల వారికి అధిక లాభం చేకూరుతుందని చెప్పారు. పెండ్లిపాకల మరియు పరిసర



గ్రామాల రైతులకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.రైతులు తమ పంటను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా



చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ



చింతలపాలెం, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి): మండలంలోని అంగన్వాడీ కేంద్రాల డిజిటల్ సేవలను బలోపేతం చేయడానికి అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. కోదాడ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ పారిజాతం, చింతలపాలెం సెక్టార్ సూపర్వైజర్ సరిత ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆన్లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను సులభతరం చేయడానికి శాంసంగ్ గెలాక్సీ ఫోన్లను టీచర్లకు అందజేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ పారిజాతం మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ల వినియోగంతో డేటా నమోదు వేగవంతం కావడంతో పాటు సేవల నాణ్యత మెరుగుపడుతుందని తెలిపారు. అదే విధంగా చిన్న పిల్లల పోషణ పై అవగాహన పెంపొందించేందుకు 'పోషణ పక్షవాడ' కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు ఏప్రిల్ 9 నుంచి 23 వరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల తల్లిదండ్రులకు పోషకాహారం ప్రాముఖ్యత పై అవగాహన కల్పించనున్నారు. అలాగే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, శిశు సంరక్షణ, పోషకాహార లోపాల నివారణపై వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, టీచర్లు నగ్మా, విజయలక్ష్మి, శైలజ, ప్రశాంతి, షేక్ మస్తాన్ బి తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలలో అధిక పోషకాలు లభ్యం

**నాంపల్లి, ఏప్రిల్, 09 (ప్రజా జ్యోతి):**

చిరుధాన్యాలతో అధిక పోషకాలు లభ్యమవుతాయని అంగన్వాడి సూపర్వైజర్లు మంజుల , ప్రసూన తెలిపారు. గురువారం మండలంలోని ముష్టిపల్లి ,రాజ్యతండా అంగన్వాడి కేంద్రాలలో పశు పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులకు చిరుధాన్యములలోని పోషక విలువలపై అవగాహన కల్పించారు. చిన్నారులకు క్రమం తప్పకుండా పోషకాహారం అందజేయాలని సూచించారు. మూడు ఏళ్ల పిల్లల ఎదుగుదలకు వెయ్యి రోజుల బంగారు భవిష్యత్తు దినాలుగా తెలిపారు. బిడ్డ పుట్టి మూడు ఏళ్ళు నిండే వరకు ప్రతిరోజు చాలా ముఖ్యమైనది .బిడ్డ పెరుగుదలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని, చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని తెలిపారు. బిడ్డలకు ఆహారం తినిపించేటప్పుడు సెల్ ఫోన్స్, టీవీలు చూపించకుండా తల్లిదండ్రులు కబుర్లు చెబుతూ తినిపించాలన్నారు. ఆరేళ్ల లోపు పిల్లల భవిష్యత్తు చాలా ముఖ్యమన్నారు. చిరు ధాన్యాలను గర్భిణీలు, బాలింతలు ఉపయోగించే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్స్ ,టీచర్స్ సరస్వతి సునీత భారతి, డాక్టర్స్, సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం: ఎమ్మెల్యే బాలు నాయక్

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 9, (ప్రజాజ్యోతి):**

అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే తన ధ్యేయమని తెలిపారు.కొండమల్లేపల్లి మండల కార్యాలయంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాలపై అధికారులతో, ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో తాగునీటి సరఫరా పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.రాబోయే రెండు నెలలు కీలకమని పేర్కొంటూ, ఎక్కడా నీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటిని వృథా కాకుండా జాగ్రత్తగా వినియోగించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామ పంచాయతీల ఆదాయం, బడ్జెట్‌కు అనుగుణంగా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం అంగన్‌వాడీ సిబ్బందికి స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఫోన్ల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల వివరాలు, పౌష్టికాహార పంపిణీ సమాచారాన్ని సమయానుకూలంగా నమోదు చేయడం సులభమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో, సర్పంచ్లు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రతి రైతు వేయించుకోవాలి



నార్కట్ పల్లి, ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి ): పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించాలని జిల్లా పశువైద్య,పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ +ఎ. రమేష్ తెలిపారు గురువారం నాడు నార్కెట్ పల్లి మండలంలోని పోతినేనిపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. గాలికుంటు వ్యాధి అత్యంత ప్రమాదకరమైనదని ఈ వైరస్ వలన పశువుల ఆరోగ్యం దెబ్బతిని పాల ఉత్పత్తి తగ్గి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఌా. రవినాయక్. సిబ్బంది ఎల్ ఎస్ ఏ ఎండీ . రియాజుద్దీన్ ఓఎస్ .రియాజ్ . గోపాలమిత్ర రమేష్ పాల్గొన్నారు.

# 5 క్వింటాళ్ళ పి డి ఎస్ బియ్యం పట్టివేత

**మిర్యాలగూడ, ఏప్రిల్ 09,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో అక్రమంగా ఆటోలో తరలిస్తున్న ఐదు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. గుండెబోయిన సింహాద్రి, ముడి నాగయ్యలు గురువారం ఆటోలో పిడిఎస్ బియ్యం రవాణా చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నట్లు, నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అనంతారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన: ఏఈవో మురళి

**నల్గొండ ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి ):**

నలగొండ మండల కేంద్రంలోని అనంతారం గ్రామంలోని ఎన్డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం వ్యవసాయ అధికారి ఏఈఓ మురళి పరిశీలించారు. కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించి, రైతులు పండించిన పంటను ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో కొనుగోళ్లు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు తూకం, నాణ్యత ప్రమాణాలు సక్రమంగా పాటించాలని, రైతులకు పారదర్శకంగా మద్దతు ధర అందించాలని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, నగదు చెల్లింపులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు త్రాగునీటి సౌకర్యం, టార్పాన్ కవర్స్, గోన సంచులు, వేసవి కాల దృష్టిలో అందుబాటులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయని అవకాశాన్ని సద్విని చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి సి ఎం ఎస్ నిర్వాహకులు సుంకరబోయిన శంకర్ , తిరుపల నాగరాజు కదారి శంకర్, తిరుపాల పరమేష్ ఆవుల రాజు స్థానిక అధికారులు, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.







# నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలి. ఎమ్మెల్యే మందుల సామెల్

**నాగారం ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి.**

రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలి అని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు.గురువారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ఈటూర్ గ్రామాలలో ఐ కె పి, పి ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు నిర్వాహకులు కనీస వసతులు కల్పించాలని అని అన్నారు.రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని అన్నారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సోజ్ స్రవంతి నరేష్ ఎం ఆర్ ఓ దేవేంద్ర ప్రసాద్ ఏ వో కృష్ణ కాంత్ ఎంపిడిఓ బీమ్ సింగ్ సి ఈ ఓ విజయకృష్ణ రెడ్డి తోడుసు లింగయ్య పానుగంటి నరసింహారెడ్డి సర్పంచులు ఎర్ర సావిత్రి యాదగిరి వంగూరి దామోదర్ ఉపసర్పంచ్ బాను ప్రకాష్ రామ్ రెడ్డి నాతి వెంకన్ రవి కర్ణాకర్ లక్ష్మీ కాంత్ పాల్గొన్నారు.



# కంప్యూటర్ క్లాసులు ప్రారంభం

## 2026-27 పదవ తరగతి విద్యార్థులకు వారానికి ఒకరోజు శిక్షణ

## సాంకేతిక పరిజ్ఞానం నేటి విద్యార్థులకు అవసరం

## పాఠశాల ప్రిన్సిపల్ శేషు


**నాగార్జునసాగర్,ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ వేమూరి అభిరామేశ్వర ప్రభుత్వ మోడల్ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక కంప్యూటర్ శిక్షణా తరగతులను పాఠశాల ప్రిన్సిపల్ శేషు గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నూతన విద్యా కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు,ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి పదవ తరగతి విద్యార్థులకు రెగ్యులర్ క్లాసులతోపాటు,సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు వారానికి ఒకరోజు ప్రత్యేక కంప్యూటర్ తరగతులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు విద్యార్థులందరికీ





కంప్యూటర్లపై తగినంత సమయం కేటాయించేలా,వారిని వివిధ బృందాలుగా విభజించి శిక్షణ ఇస్తామని ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, సాంకేతిక రంగంలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.



# కొన్ని తరాల విద్యార్థుల జీవితాలు మార్చేది ఉపాధ్యాయుడే...!

## నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్య అందించే భాద్యత అధ్యాపకులపై ఉంది...!!

## - ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 09,( ప్రజాజ్యోతి ):**

కొన్ని తరాల విద్యార్థుల జీవితాలను మార్చేది ఉపాధ్యాయుడే అని, నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను నేటి తరాలకు అందించవలసిన బాధ్యత అధ్యాపకులపై ఉందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్, ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర విభాగం వారి నేతృత్వంలో జరుగుతున్న బేసిక్ స్టాటిస్టిక్స్ ఇన్ టీచింగ్ ఆఫ్ ఎకనామిక్స్ అనే వర్క్ షాప్ లో తెలంగాణ రాష్ట్రంలోనిఅధ్యాపకులకు రెండు రోజులపాటు ఏప్రిల్ 9, 10 తేదీలలో నిర్వహించడం జరిగింది . మొదటిరోజు గురువారం ప్రారంభోత్సవకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ పురుషోత్తంమాట్లాడుతూ నేటి విద్యా విధానంలో ఉపాధ్యాయులు చాలా కీలకమైన పాత్రను పోషిస్తున్నారని, భవిష్యత్తు తరాలను నిర్మించేటటువంటి గురుతర బాధ్యతను పోషిస్తున్న ఉపాధ్యాయులు ఇటువంటి శిక్షణా తరగతులకు హాజరై సబ్జెక్టు పైన మరింత పట్టు సంపాదించుకొవాలన్నారు. విద్యార్థులజీవితాలను తీర్చిదిద్దడం కొరకు ముందుకు వచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం ఉన్నత విద్యాభివృద్ధి కోసం అనేక సంస్కర ణలను నూతన విధా నాలనుప్రవేశపెడుతున్నదని,ఇందుకు ఉపాధ్యాయులు కూడా తయారుగాఉండాలన్నారు. ఒక అత్యుత్తమ ఉపాధ్యాయుడు కొన్ని తరాల విద్యార్థుల జీవితాలను మార్చగలుగుతాడని ముఖ్యంగా స్టాటిస్టిక్స్ లాంటి కఠినతరమైన సబ్జెక్టుని విద్యార్థికి సులభంగాఅర్థమయ్యేలాగా బోధించడం ఉపాధ్యాయుల కర్తవ్యం అని ఆ విధంగా కృషి చేయాలని కోరారు. ఇటువంటి వర్క్ షాప్ లనునిర్వహిస్తున్నటువంటి వర్క్ షాప్ డైరెక్టర్ డాక్టర్ గుమ్మడి నరేష్ ను ప్రత్యేకంగాఅభినందించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులు పేద మధ్యతరగతి విద్యార్థులు ఉంటారు కాబట్టి వారి జీవితాలను మెరుగుదిద్దాల్సినటువంటి బాధ్యత లెక్చరర్స్ పైననే ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ భీమర్జున రెడ్డి మాట్లాడుతూ కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గత కొన్ని సంవత్సరాల నుంచి అనేక రీసెర్చ్ కార్యక్రమాలను కొనసాగిస్తుందని భవిష్యత్తులో కూడా కళాశాల చేపట్టే పరిశోధనాత్మక కార్యక్రమాలకు మద్దతునివ్వాలని ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తశీ ను కోరారు. ఈ కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ హానర్ గా విచ్చేసిన రీజినల్ డైరెక్టర్ కౌన్సిల్ ఫర్ సోషల్ డెవలప్మెంట్ హైదరాబాద్ ప్రొఫెసర్ సుజిత్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల స్థాయిలో ఇటువంటి వర్క్ షాప్ లు నిర్వహించడం అభినందించదగిన విషయమన్నారు. కౌన్సిల్ ఫర్ సోషల్ డెవలప్మెంట్ చేపట్టే ఇంటెన్సిఫ్ కార్యక్రమాలకు కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను ఎంపిక చేస్తామని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కు సుజిత్ కుమార్ మిశ్రా హామీ ఇచ్చారు. విసిటింగ్ ప్రొఫెసర్ సెంటర్ ఫర్ ఎకనామిక్స్ సోషల్ స్టడీస్ జి. రామకృష్ణ



మాట్లాడుతూ ఎకనామిక్స్ లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పాత్ర పెరిగిందని తద్వారా అధ్యాపకులు కూడా నూతన ఒరవడిని ముఖ్యంగా టెక్నాలజీని, స్టాటస్టిక్స్ ను అందిపుచ్చుకొని విద్యార్థులకు సులభతరమైన విధంగా బోధించాలనిఅధ్యాపకులకు సూచించారు. వర్క్ షాప్ డైరెక్టర్ డాక్టర్ గుమ్మడి నరేష్ మాట్లాడుతూ కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేపడుతున్న రీసెర్చ్ కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తంకి కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి పరిశోధనా కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తూ ప్రత్యేకంగాప్రోత్సహిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున్ రెడ్డికి తాను ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం రచించిన నేటి నిజం అనే పుస్తకాన్నిఆవిష్కరించి,అధ్యాపకులు అందరికీ పంపిణీ చేశారు . ఈ కార్యక్రమానికి కమిషనర్ ఆఫ్ కాలేజీట్ ఎడ్యుకేషన్ నుంచి 16 మంది లెక్చరర్ లకు రెండు రోజులపాటు ఆన్ డ్యూటీ ప్రొసీడింగ్స్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



# నకిలీ కరెన్సీ నోట్లతో మోసాలకు పాల్పడుతున్న విదేశీ నిందితుడు అరెస్ట్..

## నకిలీ 500 రూపాయల నోట్ల ఆకారంలో ఉన్న కాగితాలను చూపి ప్రజల ను మోసం..

## నకిలీ కరెన్సీ నోట్ల మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర





తిప్పర్తి ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి ): నల్గొండ జిల్లా తిప్పర్తి మండల పరిధిలో నకిలీ 500 రూపాయల నోట్ల ఆకారంలో ఉన్న కాగితాల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఒక నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. తిప్పర్తి పోలీసుల దర్యాప్తులో తెలిసిన వివరాల ప్రకారం, నిందితుడు గోయిత సౌంగాలో సుమారు రెండు సంవత్సరాల క్రితం పశ్చిమ ఆఫ్రికాలోని మాలి దేశం నుండి భారతదేశానికి వచ్చి, కొంతకాలం బెంగళూరులో నివసిస్తూ ఆఫ్రికన్ పండ్లు, ఇతర వస్తువులు విక్రయిస్తూ జీవనం సాగించాడు. అనంతరం కొంతమంది విదేశీయులతో కలిసి వాట్సాప్ గ్రూప్ ద్వారా పరిచయాలు పెంచుకుని, వీరు జల్సాల కు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నకిలీ కరెన్సీ నోట్ల పేరుతో మోసాలకు పాల్పడే కుట్ర పన్నారు. నిందితులు వారి పథకంలో బాగంగా ముందుగా అమాయక వ్యక్తులను వాట్సాప్ ద్వారా సంప్రదించి, ఒక లక్ష రూపాయల అసలు కరెన్సీకి బదులుగా ఐదు లక్షల రూపాయల విలువ గల రూ. 500 నోట్లను ఇస్తామని నమ్మబలుకుతారు. బాధితుడు నమ్మకపోతే, నల్లటి రంగు పూసిన 500 రూపాయల నోట్ ప్రత్యేక రసాయనంతో కడిగి నిజమైన నోటుగా మారినట్లు ప్రదర్శన చూపించి మోసం చేస్తారు. తిప్పర్తి మండలం మల్లేపల్లి వారిగూడెం దాబా వద్ద వంగూరి జానయ్య అనే వ్యక్తిని నిందితుడు మోసం చేసి రూ. 1 లక్ష అసలు కరెన్సీ తీసుకుని, రూ.5 లక్షల విలువ గల నోట్ల కట్టగా నమ్మబలికి, పైభాగం లో నాలుగు ఒరిజినల్ రూ.500 నోట్లు చూపించి మిగతా భాగంలో నల్లటి కాగితాలను ఇచ్చాడు. బాధితుడు ఇంటికి వెళ్లి ఆ కట్టను నిందితుడు ఇచ్చిన రసాయనంతో కడిగి చూడగా దానిలో ఎటువంటి మార్పు లేకపోవడం తో తాను మోసపోయినట్లు తెలుసుకున్నాడు. తరువాత తన స్నేహితుడు నకరెకంటి అంబేద్కర్ అలియాస్ అభిరామ్ సహాయంతో నిందితుడిని మళ్లీ సంప్రదించి, రూ. 2 లక్షలు ఇస్తామని చెప్పి రూ.10 లక్షల విలువ గల నోట్లు కావాలని అడిగారు. ఈ క్రమంలో తేదీ 09-04-2026 న మధ్యాహ్నం 12:30 గంటలకు తిప్పర్తి రైల్వే స్టేషన్ వద్దకు వచ్చిన నిందితుడు గోయిత సౌంగాలో ను బాధితుడు, అతని స్నేహితుడు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. నిందితుడి వద్ద నుండి 1).నాలుగు కట్టల బ్లాక్ కలర్ రూ.500 నోట్ల సైజు కాగితాలు ,ఒక రసాయన ద్రావణం,పౌడర్, ఒక రెడ్మీ కంపెనీ మొబైల్ ఫోన్. నాలుగు ఒరిజినల్ రూ. 500 రూపాయల నోట్లు. పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ తరహా నకిలీ కరెన్సీ నోట్ల పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా లావాదేవీల గురించి వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని జిల్లా పోలీసులు సూచించారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించినందుకు గాను నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, శాలిగౌరారం సి.ఐ కొండల్ రెడ్డి, తిప్పర్తి ఎస్.ఐ వి. శంకర్, వారి సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందించారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## ధరావత్ వీరన్న నాయక్

**చివ్వెంల ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):**

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చివ్వెంల కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్ పేర్కొన్నారు.గురువారం చివ్వెంల మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సహకార స్పెషల్ ఆఫీసర్ మంజుల బాయ్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందేందుకు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి వారి పంటలకు న్యాయమైన ధర అందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు,వివిధ గ్రామాల సర్పంచులు ధరవత్ నాగు నాయక్,ఈదయ్య,కాంగ్రెస్ పార్టీ మండల ఆర్గనైజర్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి,ఎల్క కృష్ణారెడ్డి,ఎలక నర్సిరెడ్డి,ఎలకపల్లి వెంకన్న,రైతులు,హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ఫోటోగ్రాఫర్ నామ రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం.. నల్గొండ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్..

నల్గొండ ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి): ఫోటోగ్రాఫర్ నామ రమేష్ కుటుంబ సభ్యులకు, నల్లగొండ పట్టణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం 47,916 రూపాయలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కంభంపాటి రవి మాట్లాడుతూ..గత రెండు నెలల క్రితం అనారోగ్యంతో ఆర్థిక సమస్యలతో బాధపడుతూ మరణించిన పట్టణ శాశ్వత సభ్యుడు నామా రమేష్ కుటుంబానికి పట్టణ అసోసియేషన్ అన్నివేళలో, అందుబాటులో ఉంటుందని అన్నారు. సోదరుడు నామా రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సభ్యులందరికీ,పట్టణ అసోసియేషన్ ద్వారా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంభంపాటి రవి ,ప్రధాన కార్యదర్శి దాసపత్రి జనార్ధన్, కోశాధికారి పెరిక నాగరాజు . రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు గంధం రూపేంద్ర కుమార్ ,సంయుక్త కార్యదర్శి సామల వెంకటేశ్వర్లు. పట్టణ గౌరవ సలహాదారులు సామనబోయిన రాము, పట్టణ ఉపాధ్యక్షులు పల్లా వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యుడు కలగొని అనిల్ కుమార్ మరియు నూకల శంకర్, దిలీప్ కుమార్, తిరుమల శంకర్ ,యశమల నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**పెన్ పహాడ్ మండలం ఏప్రిల్ 9(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వరి సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తుచేశారు. రైతులకు ఉచిత కరెంట్,ఋణ మాఫీ,రైతు భరోసా,500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు.తేమ 17శాతం ఉండాలని, బస్తా 41 కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు, సూర్యాపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, శ్రీ దండు మైసమ్మ



దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్, మండల కాంగ్రెస్ నాయకులు నారాయణ ప్రవీణ్ రెడ్డి, భూక్య సందీప్ రాథోడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సుంకరి సుజాత, సంఘ బంధం అధ్యక్షురాలు దొంగరి రేణుక, బుక్ కీపర్ నెమ్మది సునీత, ఎపియం అంజయ్య, వెలుగు సీసీ పద్మ, కోశాధికారి బొల్లికొండ కవిత, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లికొండ మనోహర్, మాజీ ఉప సర్పంచ్ కోకా హుస్సేన్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు పెద్ద వెంకన్న, మాజీ సర్పంచ్ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



# రబీ ధాన్యంకొనుగోలులో రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలి

## అదనపు కలెక్టర్ కె.సీతారామరావు



చివ్వేంల ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):గురువారం చివ్వేంల మండలంలోని రాంకోటి తండా లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎండలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆయన అధికారులను సూచించారు.ప్రస్తుతం వేసవి కాలం నేపథ్యంలో ఎండలు ఎక్కువగా ఉన్న క్రమంలో ధాన్యం తేమ శాతం లో ఎలాంటి ఇబ్బంది లేదని,అలాగే తాలు,తరుగు సమస్య కూడా లేనందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు.హమాలీల సమస్య లేకుండా చూసుకోవాలని చెప్పారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఓపిఎంఎస్లో నమోదు చేసి ఆలస్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకొని కేంద్రాల వద్ద మౌలిక వసతులను కల్పించాలన్నారు.తేమ శాతం కొలిచే పరికరాలు,బరువు చూసే యంత్రాలను సక్రమంగా పని చేసేలా చేసుకోవాలన్నారు.అదేవిదంగా మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధారావత్ వీరన్న నాయక్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు.పలు కార్యక్రమాలలో పి ఏ సి ఎస్ పర్సన్ ఇంచార్జ్ మంజుల భాయ్,తహసిల్దార్ చంద్రశేఖర్,ఏఓ వెంకటేశ్వర్లు,ఏ పి ఎం వెంకయ్య,సీసీ లు చందు నాయక్, సైదులు,సీఈఓ వాసు, మండల సమైక్య అధ్యక్షురాలు పార్వతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్క నర్సిరెడ్డి, వెన్న మధుకర్ రెడ్డి, నాగు నాయక్, వెంకన్న, సైదులు,ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు,వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పటిష్టంగా రహదారుల నిర్మాణం

## అధికారులకు చంద్రబాబు దిశా నిర్దేశం

**అమరావతి,**

రాష్ట్రంలో ఉన్న 45 వేల కిలోమీటర్ల పైచిలుకు రహదారుల నిర్వహణ పటిష్ఠంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. వివిధ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి దాని ఆధారంగా రహదారుల నిర్మాణం జరగాలని సూచించారు. రహదారులు, భవనాలు, రవాణాశాఖపై సచివాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులు, అధికారులతో సీఎం చర్చించారు. ప్రధానంగా రాష్ట్రంలో రహదారుల నిర్వహణ, పాత్ హోల్ ఫ్రీ రహదారులు, ఈవీ బస్సుల వినియోగంపై సమీక్షలో చర్చించారు. ఈ సమీక్షకు మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు. మెరుగైన రహదారుల ద్వారా ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావాలని పేర్కొన్నారు. అతి తక్కువ వ్యయానికే ప్రజా రవాణా జరిగేలా ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇదిలావుంటే ఇటీవల తరచూ ప్రమాదాలకు గురవుతూ... ప్రజల ప్రాణాలను బలిగొంటున్న స్లీపర్ బస్సులను అవసరమైతే భవిష్యత్తులో రద్దుచేస్తామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే దీనిపై కేంద్రాన్ని సంప్రదించామని పేర్కొన్నారు. 'ప్రయాణించే రెండు ప్రాంతాల మధ్య దూరాన్ని లెక్కించి బస్సు సీటు కేటాయించాలి.

# పైపుల ద్వారా పి ఎన్ జి సరఫరా విస్తరణ పనులను వేగవంతం చేయాలి..

**జిల్లా స్థాయిలో గ్యాస్ పంపిణీ విస్తరణ కమిటీ ఏర్పాటు..**

**కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సి జి డి నెట్‌వర్క్‌లను వేగవంతం..**

**ఎల్‌పిజి 20% నుండి 50% వరకు పెంచే అవకాశం..**

**కేంద్ర పౌర సరఫరాల శాఖ ఉత్తర్వుల మేరకు అధికారులతో సమీక్ష సమావేశం..**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



నల్గొండ ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లాలో పైపుల ద్వారా సహజ వాయువు (పి ఎన్ జి) సరఫరా విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. దీనివల్ల వాణిజ్య ఎల్‌పిజి పై ఆధార పడడాన్ని తగ్గించేందుకు జిల్లా స్థాయిలో గ్యాస్ పంపిణీ విస్తరణ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో పౌరసరఫరాలు, పరిశ్రమలు పంచాయత్ రాజ్, విద్యుత్ పోలీస్ శాఖల అధికారులతో ఈ విషయంపై సమీక్ష నిర్వహించారు.కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న సంక్షోభం కారణంగా ఇంధన సరఫరాలలో అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో, ముఖ్యంగా వాణిజ్య విభాగంలో ఎల్‌పిజి లభ్యతపై ప్రభావం పడుతున్నందున,పి ఎన్ జి సరఫరాను విస్తరించడం అత్యంత అవసరమని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సి జి డి నెట్‌వర్క్‌లను వేగంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీర్ఘకాలికంగాపి ఎన్ జి వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో, రాష్ట్రాలకు వాణిజ్య ఎల్‌పిజి కేటాయింపును 20% నుండి 50% వరకు పెంచే అవకాశం కల్పించబడిందని చెప్పారు. జిల్లాలో పనిచేస్తున్న మెగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా పి ఎన్ జి నెట్‌వర్క్ విస్తరణ పనులు నిర్వహించడం జరుగుతున్నదని, ఈ పనులను వేగవంతం చేయడానికి 24 గంటల పాటు పని చేయడానికి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అయితే, శబ్ద కాలుష్య నిబంధనలు ,భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ ప్రత్యేక అనుమతి ఈ సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుందని వెల్లడించారు. పైప్లైన్ ద్వారా ఇంటింటికి గ్యాస్ అందివ్వడం తాగునీటి సరఫరా లాగే ఇంటింటికి గ్యాస్ పైప్ లైన్ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనంగా, సి జి డి పనులపై ఉన్న కాలానుగుణ ఆంక్షలను సడలించి, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.పరిశ్రమల శాఖ డైరెక్టర్‌ను రాష్ట్ర నోడల్ అధికారిగా నియమించగా, పౌర సరఫరాల శాఖను పి ఎన్ జి మరియు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ఓ ఎమ్ సి ఎస్ మధ్య సమన్వయం కోసం నియమించినట్లు చెప్పారు. వాణిజ్య మరియు పారిశ్రామిక ఎల్ పి జి వినియోగదారులు ముందుగా ఓ ఎమ్ సి ల వద్ద నమోదు చేసుకోవడం, అలాగే సంబంధిత సిటీ గ్యాస్ సంస్థ వద్ద పి ఎన్ జి కోసం దరఖాస్తు చేయడం తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. పి ఎన్ జి కి మారేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటేనే 50% వరకు వాణిజ్య ఎల్ పి జి కేటాయింపుకు అర్హత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పోలీసు శాఖతో సహా అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో గ్యాస్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేసి, భవిష్యత్తులో ఇంధన కొరత సమస్యలను నివారించడం ఈ చర్యల ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ వంశీకృష్ణ మాట్లాడుతూ.. మెగా సిటీ గ్యాస్ ప్రాజెక్టు వలిగొండ నుండి నార్కట్‌పల్లి వరకు విస్తరించి ఉందని తెలిపారు. ప్రతి మూడు కిలోమీటర్లకు ఒక ట్యాంక్ పాయింట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం గ్యాస్ పైప్‌లైన్‌లను ఇంటింటికి అందించే విధంగా వేగంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నార్కట్‌పల్లి నుండి నల్గొండ వరకు పైప్‌లైన్ ద్వారా 5 గ్రామాలను కలుపుతూ టాప్ అప్ పాయింట్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇంటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరంగా గ్యాస్ అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ఎ ఎస్పీ రమేష్, పౌరసరపాల శాఖ అధికారి వెంకటేష్ ,పరిశ్రమ శాఖ అధికారి, పంచాయతీరాజ్ అధికారి శేఖర్ రెడ్డి. మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర సంబంధించిన అధికారులు హాజరయ్యారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మరమ్మతు పనులను పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

### వచ్చే అకాడమిక్ సంవత్సరం నాటికి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి..

### పాఠశాలల్లో సివిల్ పనులు, మరమ్మతుల పై సంబంధిత అధికారుల తో జిల్లా కలెక్టర్ సమీక్ష..

### లక్ష్యంతో పనిచేయాలని అధికారులకు కలెక్టర్ అదేశాలు..

నల్లగొండ ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి ప్రతినిధి ): వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మరమ్మతు పనులను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.గురువారం ఆయన తన ఛాంబర్లో పాఠశాలల్లో సివిల్ పనులు, మరమ్మతులు పై సమీక్షించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సివిల్ పనులతో పాటు, డ్రైనేజీ, కిచెన్, మూత్రశాలలు, బాత్రూమ్‌ల మరమ్మతులు, తాగునీటి సదుపాయం, కాంపౌండ్ వాల్ నిర్మాణం, సీసీ రోడ్లు, ఆర్ఓ ప్లాంట్లు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, కంప్యూటర్ల వంటి అన్ని అవసరాలను గుర్తించి పనులు చేపట్టాలని చెప్పారు.ఈ పనులను వివిధ కంపెనీల సహకారంతో సీఎస్ఆర్ నిధుల ద్వారా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అంశాల వారీగా ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని చెప్పారు. చిన్నపాటి మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని, పెద్ద పనులకు సంబంధించి అంచనాలు సిద్ధం చేసి సంబంధిత శాఖల ద్వారా అమలు చేయాలని ఆదేశించారు.మైనారిటీ హాస్టళ్లు, పీఆర్ విభాగానికి చెందిన భవనాలు, పాఠశాలల్లో డోర్లు, ఫ్లోరింగ్, , డ్యూయల్ డెస్క్ బెంచీలు వంటి సదుపాయాలను మరమ్మతు చేయాలని తెలిపారు.అదేవిధంగా మెడికల్ కాలేజీ, జనరల్ హాస్పిటల్‌లో



పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేయని ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లకు వెంటనే మరమ్మతు చేయాలని, అవసరమైన చోట సోలార్ హీటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, హాస్టళ్లు, ఆరోగ్య సంస్థల్లో ఉన్న మరమ్మతు పనులను రెండు నెలల్లోపు పూర్తి చేసి, వచ్చే అకాడమిక్ సంవత్సరం నాటికి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి,డీఈఓ బిక్షపతి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి విజయిన్దేర్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, పరిశ్రమల మేనేజర్ సతీష్ ,శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు ప్రజాప్రభుత్వం కొనుగోళ్లు చేస్తుంది

### నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం

### -రాజన్నగూడెం, సూరేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





నిడమానూరు, ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి):చివరి గింజ వరకు ప్రజా ప్రభుత్వం కొనుగోళ్లు చేస్తుందని నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం అన్నారు. గురువారం వెనిగండ్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని రాజన్న గూడెం , సూరేపల్లి గ్రామాలల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలన్నారు .రభీ సీజన్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యపు ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని తెలియజేశారు.అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకూడదని రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఖరీఫ్ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోకూడదని రైతులు తాలు,పొల్లు లేకుండా దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ప్రభుత్వ మద్దతు ధర ..ఏ1ధర 2389,బి రకం ధర 2369లు పొందాలని పేర్కొన్నారు.అనంతరం పులి తిరుపతయ్య కు సిఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.20వేల చెక్కును లబ్ధిదారుడికి అందించారు.ఈ కార్యక్రమంలో నిడమానూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోండా శ్రీనివాస్ రెడ్డి, పిసిసి డెలికేట్ ముంగి శివ మారయ్య, పిఏసిఎస్ మాజీ చైర్మన్ దయాకర్ రెడ్డి ,మాజీ డైరెక్టర్లు జంగిల్ ప్రభాకర్, పోలేరవి, కాట్నం రవి,సహకార సీఈవో నలపరాజు వెంకన్న ,బొడ్డు రవికుమార్ , ఏఈవో లక్ష్మి,ఐకేపీ సిబ్బంది, పలువురు కాంగ్రెస్ పార్టీనాయకులు, వట్టే మహేష్ , పిఏసిఎస్ ఇంచార్జీ లక్ష్మి పిఏసిఎస్ సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు మ్యాంట్రింగ్ ఆపిసర్ జ్యోతి ,పోలే డేవిడ్,ఏవో ముని కృష్ణయ్య, పోలె రవి, గోవర్ధన్ సంకూరిఅనంతరాములు, సంకూరీ రాంబాబు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఎస్సీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## హామీలు అమలు చేయాలంటూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత




**కోదాడ టౌన్,ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఎస్సీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి గురువారం తెలంగాణ ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందించారు. రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు కోదాడలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇన్చార్జి బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ, జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగలు ఎమ్మెల్యేను కలిసి తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. చేవెళ్ల డిక్లరేషన్ లో పెట్టిన విధంగా ఎస్సీలకు అంబేద్కర్ ఆభయాసం పథకం కింద 12 లక్షల రూపాయలు అందివ్వాలని, అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ కు 15వేల కోట్ల రూపాయలు కేటాయించి అర్హులైన వారికి సబ్సిడీ రుణాలు అందించాలన్నారు. అసైన్డ్ భూములను అమ్ముకునే విధంగా హక్కు కల్పించడంతోపాటు పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కలకొండ ఆదినారాయణ , రాష్ట్ర సహాయ కార్యదర్శి పోలంపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం,జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొల్లె పోగు స్వామి, ఎం ఎస్ ఎఫ్ నాయకులు పిడమర్తి బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

